





సమ్మెలో భాగంగా మంత్రి ఉషశ్రీ చరణ్ ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు



అనంతపురంలో ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు



అనంతపురంలో శఠగోపం ధరించి నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

నిరసనాగ్రహం.. ఉద్యమ పథం..!

ఎన్నికల ముందు పాదయాత్రలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో పలు శాఖలకు చెందిన చిరుద్యోగులు రోడ్డెక్కారు. తమ బతుకులు బాగుపడతాయని నాడు వైసిపికి ఓటు వేస్తే తగిన బుద్ధి చెప్పారంటూ ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంగన్ వాడీలు ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ పురపాలక పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఉపాధ్యాయులు తమ బకాయిలు మంజూరు చేయాలని, ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని యుటిఎఫ్ పోరుబాట పట్టడానికి సిద్ధమైంది. వీరితో పాటు విఆర్ఎలు ఇతర ఉద్యోగులు సైతం ఉద్యమాలకు సిద్ధం అవుతున్నారు.

- ప్రభుత్వ తీరుతో విసుగెత్తిన కార్మికులు, ఉద్యోగులు
- హక్కులు, ప్రభుత్వ హామీల అమలుకు పోరుబాట
- సమ్మెలో అంగన్వాడీ, ఎస్ఎస్ఎ ఉద్యోగులు, మున్సిపల్ కార్మికులు
- మొక్కవోని దీక్షతో ఆందోళనలు

ప్రజాశక్తి-హిందూపురం

2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడంతో పాటు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు సమ్మెబాట పట్టారు. కలెక్టరేట్ ప్రాంగణాలు, రహదారులు, తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాలు ఉద్యోగులు, కార్మికుల నినాదాలతో మార్మోగుతున్నాయి. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని, ఫేస్ యాప్‌లను రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, పింఛన్‌తో కూడిన ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలంటూ అంగన్వాడీలు సమ్మెబాట పట్టారు. 20 రోజులుగా ఉధతంగా సమ్మె సాగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రెండు జిల్లాల్లో దాదాపు ఆరు వేల మందికిపైగా అంగన్వాడీలు సమ్మెలో ఉన్నారు. దీంతో అంగన్వాడీ కేంద్రాలు సరిగా పని చేయడం లేదు. బలవంతంగా సచివాలయ ఉద్యోగులతో తెరిపించినా ఎటువంటి ప్రయోజనమూ లేకుండాపోయింది. 2019 ఎన్నికల్లో తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా అంగన్వాడీలకు వేతనం ఇస్తామంటూ జగన్ హామీ ఇచ్చారు. అది అమలుకు నోచుకోలేదు. తెలంగాణలో రూ.13 వేలకుపైగా అంగన్వాడీల వేతనం ఉండగా, ఆంధ్రలో రూ.11,500 మాత్రమే ఉంది. తాను ఇచ్చిన హామీని కూడా సిఎం మరిచిపోయారంటూ అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమ్మెబాట పట్టి తమ హక్కులపై సమరం చేస్తున్నారు. అంగన్వాడీల బాటలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. గడిచిన 12 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు వివిధ రూపాల్లో కలెక్టరేట్ల వద్ద సమ్మెలో భాగంగా నిరసనలు చేస్తున్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని వాగ్దానం ఇచ్చి మరిచిపోయారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్నిరకాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే డిమాండ్లతో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెకు దిగారు. 12 రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించని పరిస్థితి నెలకొంది. జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులంతా సమ్మెబాట పట్టడంతో విద్యాశాఖపై తీవ్ర ప్రభావం పడింది.

సమ్మెకు దిగిన మున్సిపల్ కార్మికులు

కరోనాలో అంతా ఇళ్లకు పరిమితమైనప్పుడు కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన మున్సిపల్ కార్మికుల గురించి ఎంత చెప్పినా తక్కువే. మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.లక్ష జీతం ఇచ్చినా తక్కువే అని సిఎం జగన్ అప్పట్లో మాట్లాడారు. ఎన్నికల ముందు మున్సిపల్ కార్మికులకు వైసిపి అనేక హామీలు గుప్పించింది. నాలుగున్నరేళ్లు దాటినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. మున్సిపల్ కార్మికులను ఆరు నెలల్లో పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ కల్పిస్తామంటూ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. సమస్యలపై ఎన్నోసార్లు చర్చలు జరిపినా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టారు. రెండు జిల్లాల్లో దాదాపు ఐదు వేల మందికి పైగా మున్సిపల్ కార్మికులు సమ్మెలో ఉన్నారు.

ఎస్ఎస్ఎ ఉద్యోగుల ఆందోళన

సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం వద్ద దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ప్రతి రోజూ వివిధ రూపాల్లో నిరసన కొనసాగిస్తున్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

మిగతా రంగాల్లోనూ ఆందోళనలు

ఇదే విధంగానే ఉపాధ్యాయులు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని, తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా విఆర్ఎలకు సైతం నాలుగున్నరేళ్లలో రూపాయి వేతనం పెంచకపోగా, డిఎ వెనక్కి తీసుకోవడం వంటి అనేక సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధం అవుతున్నారు. ఈ విషయంపై సమ్మెకు దిగుతామని వీరి ఇదివరకే హెచ్చరించారు. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు తమహక్కుల సాధనకై ప్రభుత్వంపై సమరానికి దిగడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది.

ఒంటికాలిపై నిలబడి మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-గుత్తి

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులకు పూలు, పండ్లు ఇచ్చి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ముందుగా మున్సిపల్ కార్మికులు నూతన సంవత్సర రోజును పురస్కరించుకుని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, వైస్ ఛైర్‌పర్సన్లు బి.పద్మలత బి. వరలక్ష్మి నివాసాల వద్దకు వెళ్లి మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పూలు, పండ్లు ఇచ్చి నిరసన తెలిపారు. కమిషనర్ జి.శ్రీనివాసులుకు కార్యాలయంలో పూలు, పండ్లు ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రామాంజనేయులు, కె.సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి బాల రంగన్న, నాయకులు ఈశ్వరయ్య, బి.నాగేంద్ర, కె.ఆంజనేయులు, ఇంజనీరింగ్ సెక్షన్ ఉపాధ్యక్షుడు ఎస్.రాజా, కార్యదర్శి రవిశంకర్, నాయకులు మురళి, నరసింహా, శేఖర్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ఒంటికాలిపై నిలబడి సూర్య నమస్కారం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు డి.శ్రీనివాసులు, పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జగ్గలి రమేష్, పట్టణ కార్యదర్శి రామునాయక్, ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కె.నరసయ్య, పట్టణ అధ్యక్షుడు జగదీష్, తదితరుతు మద్దతు తెలిపారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకెట్ల, మస్తాన్, రంగనాయకులు, మల్లేష్, దాసు, హనుమంతు, రమణ, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో ఒంటికాలిపై నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు, సిపిఎం నాయకులు

ఉద్యోగులు జెఎన్‌టియు అభివృద్ధికి సహకరించాలి

జెఎన్‌టియు ఉపకులపతి జి.రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జెఎన్‌టియు విసి జి.రంగజనార్ధన, సిబ్బంది

ప్రతి ఉద్యోగీ అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పడాలని ఉపకులపతి రంగజనార్ధన పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక వర్సిటీ పరిపాలన భవనంలో రిజిస్ట్రార్ శశిధర్ అధ్యక్షతన జెఎన్‌టియు నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అంతేగాకుండా వర్సిటీ అభివృద్ధికి ఉద్యోగులు తోడ్పాటు అందించి మెరుగైన ర్యాంకింగ్‌కు కృషి చేయాలన్నారు. న్యాక్ గుర్తింపు వల్ల వర్సిటీ నాణ్యతా ప్రమాణాలను పెంపొందించుకోవచ్చన్నారు. అదేవిధంగా ఈనెల 6. 13వ కాన్వోకేషన్ ఉన్నందున ప్రతి అధ్యాపకుడు, కమిటీ మెంబర్లు, విభాగాల అధిపతులు ఎలాంటి పొట్లు లేకుండా కలిసికట్టుగా పని చేయాలన్నారు. అనంతరం కేక్ కోసం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఎం.విజయకుమార్, డిఎపి ఇన్‌ఛార్జి, కళాశాల ప్రినిపల్ ఎస్‌వి.సత్యనారాయణ, యూనివర్సిటీ డైరెక్టర్లు ఒటిపిఆర్ఐ డైరెక్టర్ బి.దుర్గాప్రసాద్, అనంతపురం కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, డాక్టర్ కళ్యాణ్‌కుమార్, బోధన, బోధనేతర, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం టీచింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపకులపతి జి.రంగజనార్ధన కేక్ కోశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఇ.అరుణకాంతి, టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.నారాయణరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ జయలక్ష్మి,, సెక్రటరీ శారద, జాయింట్ సెక్రటరీ శివకుమార్, ట్రెజరర్ డి.విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

పామిడి : గుత్తి మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న ఫర్టిలైజర్ దుకాణంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం చెన్నకేశవరెడ్డి యూత్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 50మందికిపైగా రక్తదానం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్‌రెడ్డి, సూరి, జనార్ధన్‌రెడ్డి, రామిరెడ్డి, రామచంద్ర, రజాక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ ఎంపిపికి సన్మానం

ఉరవకొండ : ఉరవకొండ ఎంపిపి వెలుగొండ నరసింహులును సోమవారం స్థానిక కళానాట్యమండలి కార్యాలయంలో సరస్వతి నాటక కళామండలి సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాకారుల సంఘం నాయకులు లత్తవరం వెంకటేశులు, హనుమంతు మాట్లాడుతూ ఎంపిపిగా ఎన్నికైన నరసింహులు గతంలో కళాకారుడిగా ఎన్నో నాటక ప్రదర్శనలు చేసి ప్రజలు, కళాకారుల మన్ననలను పొందారని గుర్తు చేశారు. తమ తోటి కళాకారుడు ఎంపిపిగా ఎన్నిక కావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం మాజీ జడ్పిటిసి తిప్పయ్య, సీనియర్ జర్నలిస్టు హావలిగి ఓబులేసు, సీనియర్ కళాకారుడు జెల్లీపల్లి లాలెప్ప, హార్మోనిస్టును కళాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి నాటక కళామండలి సభ్యులు తండా లక్ష్మన్న, వెలుగొండ వంకారిగౌడ్, పి.సిద్ధప్ప, రేణుమాకులపల్లి మారుతి పాల్గొన్నారు.

బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడిగా హరి



గుత్తి : బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడిగా శ్రీకరం హరిను ఎన్నుకున్నారు. బలిజ సంఘం మండల అధ్యక్షుడు బండి సత్యనారాయణ సమక్షంలో శ్రీకరం హరి ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ విగ్రహం వద్ద బలిజ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో బలిజ సంఘం మండల గౌర అధ్యక్షుడు ఎం.పులికొండ, నాయకులు నాగయ్య, శ్రీకరం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం, బీమా ఇవ్వాలి

సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్

ప్రజాశక్తి-ఉరవకొండ

వర్షాభావం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం, బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పట్టనంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై కూర్చొనివినూత్న రీతిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మధుసుడాన్, రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నిరకాల రుణాలు రద్దు చేయాలని, పంటలు వేయని రైతులకు ఎకరాకు రూ.30వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా గత నాలుగున్నరేళ్ల నుంచి రైతులు పంట పొలాలకు పోయే హెచ్ఎల్‌సి, హంద్రీనీవా కాలువలపైన ఉన్న బ్రిడ్జిలు పడిపోయి రైతులు చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, హంద్రీనీవా, హెచ్ఎల్‌సి ద్వారా ప్రతి ఎకరాకూ సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, రైతుసంఘం నాయకులు సీనప్ప, మురళి, వీరాంజనేయులు, వెంకటేశులు, సిద్ధప్ప, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు



కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ గౌతమి

సరి 'కొత్త' శోభ..!

- జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు
- ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి
- ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



తోపుదుర్తి సోదరులను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని అంటాయి. చిన్నాపెద్దా అన్న తేడా లేకుండా అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 2023కి టాటా చెప్పి 2024కు స్వాగతం పలికారు. సోమవారం ఉదయం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి తోటి మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, రాజకీయ పార్టీ నాయకుల నివాసాలు సందర్శకులతో కిటకిటలాడాయి. తమ అభిమాన నాయకునికి శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. అధికారులు కూడా వారి ఉన్నత శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం అధికారులు, ప్రజలు, సందర్శకులతో కిక్కిరిసింది.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రే యువత వేడుకలను చేసుకుంది. కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. సోమవారం ఉదయం మిత్రులు, బంధువులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకుల ఇళ్ల వద్ద ఆయా పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలిపేందుకు బారులుదీరారు. దీంతో వారి ఇళ్ల వద్ద సందడి నెలకొంది. అనంతపురం, శ్రీసత్యసాయి కలెక్టర్లలో పెద్ద సంఖ్యలో అధికారులు, ప్రజలతో నిండిపోయింది. కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపేందుకు అధికారులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్‌కు విచ్చేశారు. ఉమ్మడి జిల్లాలో అందరు ఎమ్మెల్యేల నివాసాల వద్ద వారి అభిమానుల కోలాహలం కన్పించింది. రాజకీయ పార్టీల నాయకుల ఇళ్ల వద్ద కూడా అదే సందడి కన్పించింది.

కలెక్టరేట్‌లో సందడి

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలెక్టర్ ఎం.గౌతమి దంపతులు కేక్ కట్ చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్, కలెక్టర్ గారి భర్త ఎం.రోహిత్ లు కేక్ కట్ చేశారు. అనంతరం జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం తమ వంతు కషి చేయాలన్నారు. జిల్లాను అభివద్ధి బాటలో నడిపించేందుకు జిల్లా అధికార యంత్రాంగం దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి మహాప్రభో..!

సిఎం చిత్రపటానికి ఎస్ఎస్ఎ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్



ముఖ్యమంత్రి చిత్రపటానికి వినతిపత్రం అందించి నిరసన తెలుపుగుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

'చాలీచాలని వేతనాలతో ఏళ్ల తరబడి పని చేస్తున్నాం. ప్రభుత్వాలు మారుతున్నా మా జీవితాల్లో మార్పు రాలేదు. రాజన్న బిడ్డగా మాకు న్యాయం చేస్తారని నమ్మి ఓట్లు వేసి గెలిపించాం. నాలుగున్నర సంవత్సరాలైన మా గోడు పట్టనట్లు ఉన్నారు. రెగ్యులరైజ్ చేసి న్యాయం చేయండి ముఖ్యమంత్రి జగన్ మహాప్రభో' అంటూ ఎస్ఎస్ఎ ఉద్యోగులు నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకుంది. ఎస్ఎస్ఎ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ కె.విజయ్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మెకు ఎస్ఎస్ఎ ఉద్యోగుల పిల్లలు మద్దతుగా హాజరయ్యారు. నూతన సంవత్సరం రోజున రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మా మొర ఆలకించండి సిఎం అంటూ జగన్ చిత్రపటానికి పిల్లలు, ఉద్యోగులు వినతిపత్రం అందజేస్తూ నిరసన తెలిపారు. రెగ్యులరైజ్ చేసి, కనీస వేతనాలు చెల్లించాలన్నారు. న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. వీరి సమ్మెకు జనసేన పార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, పీడీ,పీఈటి అసోసియేషన్ నాయకులు అక్కులప్ప, రామచంద్ర, సత్తి, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి మద్దతుగా హాజయ్యారు. జేఏసీ నాయకులు అంబరీష్, మోహన్ బాబు, అంజన రాజు, భాస్కర్, దాదావలి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జెవివి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

అనంతపురం కలెక్టర్ : జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన క్యాలెండర్‌ను సోమవారం స్థానిక జెవివి జిల్లా కార్యాలయంలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రామిరెడ్డి, లక్ష్మీనారాయణ, జెవివి రాష్ట్ర నాయకులు సాకే.భాస్కర్, జిల్లా నాయకులు జిలాన్, జగదీష్, చిత్తప్ప, రామిరెడ్డి, ముత్యాలు, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష' : డిఎంహెచ్ఒ

అనంతపురం : నేటి నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు డిఎంఅండ్‌హెచ్ఒ ఇబి.దేవి తెలిపారు. సోమవారం స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే వైద్య శిబిరంలో చేసే వైద్య పరీక్షలన్నీ చేయాలన్నారు. ప్రతి వైద్య ఉద్యోగి చిత్తశుద్ధితో సేవలు అందించాలన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

అనంతపురం : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం నగరంలోని లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో నగరంలోని డాన్సు మాస్టర్లు, డాన్సర్లు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులు తమ డ్యాన్సులతో అదరగొట్టారు. ముందుగా అర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచూ ఫెర్రర్ సతీమణి విశాలా ఫెర్రర్, ఎల్‌కెపి అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, కార్యదర్శి పద్మజ, ఇతర సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదేళ్ల నుంచి 15ఏళ్ల వయసు ఉన్న బాల, బాలికలు పలు సినీ సంగీత పాటలు, ఫోక్ సాంగ్స్‌తో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు అరుణ్‌బాబు, రామగోవిందు, అస్లాం బాషా, డాన్సు మాస్టర్లు హరి, రవి, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ మామయ్యా.. జీతాలు పెంచయ్యా..

ఇబ్బందులకు గురిచేయొద్దు-మహిళా పోలీసులను నియంత్రించండి..-ఎస్ఐలకు అంగన్వాడీల వినతి



అనంతపురం కలెక్టరేట్‌లో మహిషాసుర మర్ధిని అలంకారలంలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

'మా తల్లిదండ్రులు అరకొర వేతనాలతో పని చేస్తున్నారు.. అవి కూడా సకాలంలోరావు.. మీరేమో పిల్లల్ని బాగా చదివించాలంటారు.. వేతనాలు పెంపుదల చేయకపోతే కుటుంబాన్ని ఎలా నడుపుతారు.. మమ్మల్ని ఎలా బాగా చదివిస్తారు.. మేనళ్లులు, మేనకోడళ్ల బాగు కోసం వేతనాలు పెంపుదల చేయ్ సిఎం జగన్ మామా..' అంటూ అంగన్‌వాడీల పిల్లలు డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్‌ల సాధన కోసం అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 21వ రోజుకు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా వినూత్న పద్ధతుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు శిబిరం వద్ద రోడ్డుపై బైఠాయించి మహిషాసురమర్ధిని వేషధారణతో సిఎం జగన్‌ను శిక్షిస్తున్నట్లు నిరసన తెలిపారు. వీరి సమ్మెకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, జిల్లా నాయకులు రామాంజినేయులు, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప తదితరులు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి జమున, సెక్టోరల్ లీడర్‌లు అరుణ, కాత్యాయని, పార్వతి, హసీనా, రేస్మా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేంత వరకూ సమ్మె కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 21వరోజుకు చేరుకుంది. వీరికి సిఐటియు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, ప్రాజెక్ట్ లీడర్ రమణమ్మ, మండల అధ్యక్షురాలు భారతీయ ప్రమీల, ప్రాజెక్టు మండల అధ్యక్షరాలు రమణమ్మ, సెక్టార్ లీడర్లు బి.రత్నమ్మ, ప్రమీలమ్మ, భారతి, నాగేశ్వరమ్మ, హరిప్రియ, లక్ష్మీదేవి, బి.సరస్వతి, రుసింగమ్మ, లక్ష్మీప్రసన్న, రాణి రమాదేవి, శ్రీదేవి, మహాలక్ష్మి, శ్రీలక్ష్మి, రామాంజనమ్మ, రాజేశ్వరి, రాధిక, సుగుణ, కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా అంగన్వాడీలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకూ భారీగా ర్యాలీగా చేరుకుని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలపై పోలీసుల అరాచకాన్ని అరికట్టాలని, పోలీసుల దౌర్జన్యం నశించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతలపై మహిళా పోలీసులు చేసిన దౌర్జన్యం బాధాకరమన్నారు. మహిళా పోలీసులు అంగన్వాడీలను శత్రువులుగా చూస్తున్నారన్నారు. కావున తమకు శత్రువులుగా చూడకుండా హక్కుల కోసం పోరాడే వారిగా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్రీదేవి, మండల లీడర్లు రామాంజనమ్మ, కళావతి, రేణుక, వెంకటలక్ష్మి, సుధా, అంగన్వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.



గుత్తిలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పుట్లూరు : కళ్యాణదుర్గంలో ధర్నా చేస్తున్న అంగన్వాడీలపై పోలీసులు లాఠీఛార్జి చేయడం పిరికి పంద చర్య అని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు పోలీస్‌స్టేషన్ వరకూ ర్యాలీగా వెళ్లి ఎస్ఐకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తుంటే లాఠీఛార్జి చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు చూడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి జి.వెంకటచౌదరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు టి.పెద్దయ్య, వ్యవసాయ సంఘం మండల కార్యదర్శి బి.భాస్కర్‌రెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి కె.నాగభూషణ్, మండల అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు జయలలిత, శశికళ, రమాదేవి, అనంతలక్ష్మి, అంగన్వాడీ టీచర్ హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం ఎదుట అంగన్వాడీలు కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపారు.



శింగనమలలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రభుత్వం స్పందించేంత వరకూ ఉద్యమం కొనసాగిస్తామని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రేష్మా,గంగా, నాయకురాళ్లు నాగమణి, జూళి, పార్వతి, మేరీ స్పష్టం చేశారు. వీరికి సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కసాపురం రమేష్, సాకే నాగరాజు, నాయకులు తిమ్మప్ప, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కారణం వద్ద ఏర్పాటు చేసుకున్న శిబిరంలో అంగన్వాడీలు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సెక్టార్ నాయకురాళ్లు పార్వతి, బావమ్మ, శోభ, గంగ, శారద, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం జనవరి 1వ తేదీన కూడా కొనసాగింది. వీరికి ఆందోళనకు సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్లు మధుసూదన్, విరుపాక్షి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల జీతాలు పెంచకుండా పేదల జీవితాలతో చెలగాటమాడటం తగదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును పరిగణలోకి తీసుకుని అంగన్వాడీలకు గ్రాట్యూటీ ప్రకటించాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయసు ప్రకటించి వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించడంతోపాటు మినీ అంగన్వాడీల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే విడపనకల్ మండల కేంద్రంలో ఎస్ఐకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు విజయ, అరుణకాంతమ్మ, దుర్గాదేవి, ధనలక్ష్మి, శ్వేతనాగు, జ్యోతి, లోకమ్మ, శివశ్రీ, మునెమ్మ, కృష్ణవేణి, సుశీలమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : పట్టణంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారానికి 21వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపట్టిన దీక్షకు సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పామిడి, ఎద్దులపల్లి అంగన్వాడీ యూనియన్ లీడర్లు జయంతి, మహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలు సమ్మె చేపట్టి 21రోజులు అవుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ప్రభుత్వం దిగొచ్చి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నారాయణమ్మ, భారతి, అనిత, రామాంజనమ్మ, రమాదేవి, సేకున్‌బి, ప్రేమకుమారి, తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో కబడ్డీ ఆడుతూ అంగన్వాడీల నిరసన



పుట్లూరులో ఎస్ఐకు వినతిపత్రం సమర్పిస్తున్న అంగన్వాడీలు



పామిడిలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎస్పీ క్యాంపు కార్యాలయం, స్పెషల్ బ్రాంచి కార్యాలయం, జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో మరింత ఉత్సాహంతో సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమాల్లో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు (ఏ.ఆర్), డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, బి.శ్రీనివాసులు, యు.నరసింగప్ప, సీఎం గంగయ్య, ట్రైనీ డీఎస్పీ హేమంత్‌కుమార్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఎస్బీ సి.ఐలు జాకీర్ హుస్సేన్, ఇందిర, నాగమణి, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, పోలీసు వైద్యులు, వెంకటేశ్వర్లు, ఎస్పీ సిసి ఆంజనేయప్రసాద్, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల అడహక్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డిని సోమవారం స్థానిక రేంజ్ కార్యాలయంలో ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు (ఏ.ఆర్), ఏ.ఆర్ డీఎస్పీమునిరాజా, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, ఎస్బీ సి.ఐలు జాకీర్‌హుస్సేన్, విశ్వనాథచౌదరి, ఆర్ఐ రాముడు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిపిఓ బి.సూపరింటెండెంట్ సావిత్రమ్మ, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, పోలీసు అధికారుల అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, శ్రీనివాసులనాయుడు, సరోజ, తదితరులు ఉన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మికి మెప్మా, రెవెన్యూ ఇంజనీరింగ్ టౌన్‌ప్లానింగ్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారితో నగరపాలక సంస్థ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, మెప్మా సిటీ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్యనారాయణ, డిఇఇ సుభాష్, రెవెన్యూ విభాగం సతీష్, మురళి, వేణుగోపాల్, బాబు, జనన,మరణ విభాగం అసిస్టెంట్ స్టాటిసికల్ ఆఫీసర్ ప్రవీణ్‌కుమార్, కాంట్రాక్టర్లు వేణుగోపాల్‌రెడ్డి, నులక వెంకటేష్, తదితరులు ఉన్నారు

అనంతపురం : రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఇంటి వద్ద నాయకులు కార్యకర్తల కోలాహలం కనిపించింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేతోపాటు సోదరులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరం సందర్భంగా అర్బన్ బ్యాంకు బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో సుభాష్ రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ భవన్‌లో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో బ్యాంకు ఛైర్మన్ జె.ఎల్. మురళీధర్‌కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఉరవకొండ : పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా కేక్ కోసి పంచిపెట్టారు. తర్వాత ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సత్కరించారు.

కిటకిటలాడిన ప్రముఖుల ఇళ్లు



కూరగాయల వ్యాపారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కేశవ్

అనంతరం ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే పయ్యావుల దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణంలో జగదీశ్ ఆచారి ఏర్పాటు చేసిన బంగారు దుకాణాన్ని కేశవ్ ప్రారంభించారు. తర్వాత స్థానిక టవర్‌క్లాక్ సమీపంలో కూరగాయల వ్యాపారం చేస్తున్న వారితో కేశవ్ మాటామంతి కలిపి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

గుత్తి : నూతన సంవత్సర వేడుకలు గుత్తిలో సోమవారం ప్రజాప్రతినిధులు నాయకుల ఇళ్ల వద్ద ఘనంగా జరిగాయి. మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా, నివాసం వద్ద, వైసీపీ కార్యాలయంలో సీనియర్ నాయకులు బి.శ్రీనివాసరెడ్డి, వైసిపి డోన్ పరిశీలకులు కోనా మురళీధర్ రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు కె. మధుసూదన్ రెడ్డి, బేడల వెంకటరాముడు, సామాజిక కార్యకర్త ఆముదాల గిరిధర్ ఇళ్ల వద్ద న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజాప్రతినిధులు నాయకులకు బొకేలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైసీపీ మండల కన్వీనర్ జి.గోవర్ధన్ రెడ్డి లకు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులతో పాటు పలువురు శుభాకాంక్షలు చెప్పారు. అలాగే టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ నివాసం వద్ద టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

నార్పల : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ నాగరత్నమ్మ ఎంపిపి నాగేశ్వరరావు, ఎంపిడిఓ దివాకర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హరికుమార్, నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కేక్‌లు కోసం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి నాయకులు సత్యనారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, టిడిపి నాయకులు ఆలం నరసానాయుడు, ఆలం వెంకట నరసానాయుడులు పాల్గొన్నారు.

శింగనమల : అనంతపురంలోని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి క్యాంపు కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యేతోపాటు ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డికి వైసిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా అందరి సమక్షంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండ ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, నాయకులు ఆలూరు రమణారెడ్డి, ఎర్రస్వామిరెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అలాగే టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ ఇంటివద్దకు కార్యకర్తలు, నాయకులు బారులుదీరి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా బొకేలు అందజేసి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరవలి పుచ్చకాయల రాము, చిదానందనాయుడు, బోయ సత్తి, జడేజా, శంకర్, కురాక రాముడు, ఎక్కులు రాముడు, కాయల రాజశేఖర్‌యాదవ్, నన్నే, పుల్లయ్య, తోట నాగమణి, వీరాంజి, వడ్డే రామాంజి, చంద్రశేఖర్ ఆచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డిఐజి అమ్మిరెడ్డికి బొకే అందజేస్తున్న ఎస్పీ కెకెఎన్.అన్బురాజన్




అనంతపురం కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

అలాగే టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మాజీమంత్రి పరిటాల సునీత, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరిని వారి నివాసాల్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కాల చంద్రాయుడు, డేగల హరీష్, కొయ్యగూర పెద్దన్న, మొండిపోగుల ఎర్రిస్వామి, లోలూరు నారాయణస్వామి, తరిమెల చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని యువకులు ఏర్పాటు చేసిన కేక్‌ను ఎస్ఐ సాగర్ కోసి పంచిపెట్టారు. కాగా కొత్త సంవత్సరం సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ సాగర్ ముందస్తు బందోబస్తుతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరాది వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి దంపతులు కట్ చేసి పంపిణీ చేశారు. పలువురు అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాపు దంపతులను కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు మెట్టును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులును పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, మాజీ అధ్యక్షులు గౌని ఉపేంద్రరెడ్డి నివాసాల వద్ద నూతన సంవత్సర సందడి కనిపించింది. రాయదుర్గం పట్టణంతో పాటు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కోస్తున్న ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్



శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీతో టిడిపి నాయకులు, కార్యకర్తలు



అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్ మురళికి శుభాకాంక్షలు తెలుపుతున్న బ్యాంకు సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు

ఉద్యోగులు ప్రభుత్వ రథసారథులు

క్యాలెండర్ల ఆవిష్కరణలో కలెక్టర్ ఎం.గౌతమి

ప్రజాశక్తి-అనంతపురం

ఉద్యోగులు ప్రభుత్వ రథసాధులు అని కలెక్టర్ గౌతమి కొనియాడారు. సోమవారం మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఆల్ మే వా) రూపొందించిన నూతన క్యాలెండర్‌ను సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో కలెక్టర్‌తోపాటు ఎస్పీ అన్బురాజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు రథసారధులాంటి వారన్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేసే ప్రతి ఒక్కరూ అంకితభావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సంఘం ప్రతినిధులు ఎస్పీని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మేవా జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ప్రధాన కార్యదర్శి ఫరూక్, గౌరవాధ్యక్షులు హిదాయతుల్లా, నాయకులు జీలాన్, దౌల, మహబూబ్‌బాషా, మక్బూల్, అమీర్, ఎ.ఎం.బాషా, షరీఫ్, రసూల్, అక్రమ్, అన్వర్, అలీ, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా నూతన సంవత్సరంలో భారత్ ప్రభుత్వం అధికారిక కాలమానిక సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉప సంచాలకులు ప్రొఫెసర్ ఎస్.ఏ.కోరి తన కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్, అసిస్టెంట్ ట్రెజరి ఆఫీసర్ సతీశ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, కురుబ జయమారుతి, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, యస్. ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు రాఘవేంద్ర, పవన్ కుమార్ పాల్గొన్నారు.

ఉరవకొండ : ఎపిటిఎఫ్-2024 క్యాలెండర్, డైరీలను మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ముందుగా స్థానిక వైసిపి కార్యాలయంలో ఎపిటిఎఫ్ నాయకులు విశ్వేశ్వరరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటిటిఎఫ్ జిల్లా అసోసియేట్ ప్రధాన కార్యదర్శి హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్, మాజీ ఎపిటిఎఫ్ జిల్లా నాయకులు సింగాడి తిప్పయ్య, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు నారాయణస్వామి, కిషోర్, ఉరవకొండ మండల అధ్యక్షుడు పాండురంగ, విడపనకల్లు మండల ప్రధాన కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యాయ సంఘం నేతలు దాదాఖలందర్, భాస్కర్, ఆదినారాయణ, నాగరాజు, అష్రాఫ్, శర్మస్, పంపాపతి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను సిఐ రాజశేఖర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, కార్మిక, కర్షక పక్షాన ప్రజాశక్తి చేస్తున్నసేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆల్‌మేవా క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి

అలాగే వ్యవసాయ శాఖ మినిస్ట్రీ రియల్ అసోసియేషన్ రూపొందించిన క్యాలెండర్‌ను జిల్లా వ్యవసాయ అధికారిణి యు.ఉమామహేశ్వరమ్మ సోమవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి రాజేంద్రప్రసాద్ కార్యవర్గ సభ్యులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం : ఆంగ్ల నూతన సంవత్సరం(2024) సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక ప్రచురించిన 2024 క్యాలెండర్‌ను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పట్టణంలోని వారి వారి వ్యక్తిగత కార్యాలయాల్లో వేర్వేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి ప్రతినిధులు, పాత్రికేయులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ప్రజాశక్తి డైరీలను అందజేశారు. కార్యక్ర మంలో ప్రజాశక్తి కళ్యాణదుర్గం డివిజన్ ఇన్‌ఛార్జి టి.అయూబ్, విలేకరులు శివకుమార్, దాదాపీర్, ప్రభుదాస్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణసాయం అందజేత

ఉరవకొండ : విడపనకల్ మండలం గడేకల్ గ్రామ సచివాలయం పరిధిలో మృతిచెందిన బోయ మల్లికార్జున(47) కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన తక్షణ సాయాన్ని రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తక్షణ సాయం అందజేశామని, మిగతా 90వేలు రూపాయలు భార్య అకౌంట్లో జమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, ఎంపిటిసి ఓబులేష్, హంపయ్య, ప్రసాద్, ఉమాశంకర్, అడివప్ప, భీమలింగ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



బీమా సాయం అందజేస్తున్న నాయకులు